టీఎస్‌పీఆర్టీయూ డైరీ ఆవిష్కరించిన మంత్రి

డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, టీఎస్‌పీఆర్టీయూ నాయకులు

కొల్లాపూర్, జనవరి 18 : టీఎస్ పీఆర్టీయూ రూపొందించిన తెలంగాణ డైరీని గురువారం కొల్లాపూర్ క్యాంప్ కార్యాలయంలో ఎక్సైజ్, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపించి త్వరలోనే సమస్యల పరిష్కారం కోసం, ఉద్యోగులందరూ హర్షించే విధంగా ప్రణాళికలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీఎస్‌ఆర్‌టీయూ జిల్లా గౌరవాధ్యక్షుడు రామచందర్‌రావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఈశ్వరయ్య, శ్రీకాంత్, రంగినేనికృష్ణ, అర్జున్‌గౌడ్, బలరాంతది తరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి

కల్వకుర్తి రూరల్, జనవరి 18: జనవరి 1వ తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీవో శ్రీను గురువారం పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో అన్ని మండలాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఈనెల 20న, 21వ తేదీన నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాన్ని 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు సద్వినియోగంచే సుకోవాలని సూచించారు.

పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఏడీఏ చంద్రశేఖర్

లింగాల, జనవరి 18 : యాసంగిలో సాగు చేసిన పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని అచ్చంపేట ఏడీఏ చంద్రశేఖర్ సూచించారు. గురువారం మండలంలోని అప్పాయిపల్లి గ్రామ శివారులో సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగు చేసిన పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న రైతుల వద్ద నుంచే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఏఈవోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈవో మానసతోపాటు రైతులు పాల్గొన్నారు.

వెల్దండ సింగిల్‌విండో వైస్ చైర్మన్‌గా రాజేందర్‌రెడ్డి

వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న చైర్మన్ భాస్కర్‌రావు, డైరెక్టర్లు

వెల్దండ, జనవరి 18 : మండల కేంద్రంలోని సింగిల్‌విండో వైస్ చైర్మన్‌గా ఎనుముల రాజేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యాలయంలో గురువారం వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించగా సింగిల్‌విండో డైరెక్టర్లు రాఘవేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. అనంతరం రాఘవేందర్‌రెడ్డి తన నామినేషన్ ఉప సంహరించుకోవడంతో రాజేందర్‌రెడ్డి ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి శ్రీరాములు తెలిపారు. చైర్మన్ భాస్కర్‌రావు,డైరె క్టర్లు రాజేందర్‌రెడ్డికి అభినందనలు తెలిపి సన్మానించారు.

విద్యుత్ వైర్లను తొలగించాలి

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న కల్వకోలు గ్రామస్తులు

పెద్దకొత్తపల్లి, జనవరి 18 : మండలంలోని కల్వకోలులో ఇండ్ల మధ్య ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లను తొలగించాలంటూ గ్రామస్తులు గురువారం అదనపు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్ల మధ్యన 11 కేవీ విద్యుత్ వైర్లు ఉండడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని తొలగించాలని పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈ విషయంలో మంత్రి జూపల్లి కృష్ణారావును సైతం కలిసి వైర్లనుతొ లగించాలనికో రినట్లు చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

URGENT REQUIRED
★ఉద్యోగం లేక ఏం చెయ్యాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారా? అయితే ఈ అవకాశం మీకే మీ స్మార్ట్ ఫోన్ ను ఉపయోగించి ఇంటి వద్దనే ఉంటూ పార్ట్ టైమ్ గా లేదా ఫుల్ టైమ్ గా వర్క్ చేసుకొనవచ్చు, పార్ట్ టైమ్- 15000/-, ఫుల్ టైమ్ - 20000/- + మరిన్ని వివరాలకు వాట్సాప్ మెసేజ్ లేదా కాల్ చేయండి, Call or Whatsapp: 7032101190, 7569317474
ముఖ్య గమనిక: ఈ అవకాశం సీనియస్ పీపుల్స్ కి మాత్రమే.
NT- MBNR

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

DOCUMENT MISSING
శ్రీ మారేడు చిన్న వెంకట సుబ్బయ్య తండ్రి మారేడు సుంకన్న, వనపర్తి టౌన్, వనపర్తి జిల్లా, Document No. 18314/2018 సర్వే నెంబర్ 33/A/4 Plot No. 1393. 259 గజాలు గల ఒరిజినల్ డాక్యుమెంట్ వనపర్తి బస్టాండ్‌లో పోయినది ఎవరికైన దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు. 7981013566

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

- అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్

నాగర్‌కర్నూల్, జనవరి 18: జిల్లాలోని 457 గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను పంచాయతీ రాజ్‌శాఖాధికారులు, కార్యదర్శులు పకడ్బందీగా రూపొందించాలని అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. 'సబ్‌కి యోజన సబ్‌కి వికాలస్' పథకాన్ని అమ లు చేసేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం 9 థీమ్‌లను ఎంపిక చేసినట్లు చెప్పారు. పేదరికంలేని, మెరుగైన జీవనోపాధి కల్పించే గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. గ్రామంలో అం దరూ ఆరోగ్యంగా ఉండేందుకు అవగాహన కల్పించాలని చెప్పారు. చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్‌గా తయారు చేయాలన్నారు. గ్రామ ప్రజలందరూ సరిపడా తాగునీటి సరఫరా చేసేందుకు చర్య లు తీసుకోవాలని చెప్పారు. క్లీన్ అండ్ గ్రీన్‌లో భాగంగా పారిశుధ్య నివారణ, వీధుల రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్తులకు స్వయం సమృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రణాళికలు రూపొందించాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్ని రంగాల్లో గ్రామాలు అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని వివరించారు. స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసి బ్యాంకుల ద్వారా వ్యాపారం, ఉపాధి పొందేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు వేయడమే కాకుండా మరిన్ని అభివృద్ధి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్

పనులు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. యువతకు శిక్షణ ఇచ్చి ప్లేస్‌మెంట్ జాబ్ ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. గ్రామ, మండల, జిల్లాస్థాయి అధికారులు విధులపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఉద్యోగం చేయడం ఇష్టం లేకపోతే రాజీనామా చేసి వెళ్లాలని ఆయన అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ నర్సింగరావు, జెడ్పీ సీఈవో ఉషారాణి, డీపీవో కృష్ణ, డీఎల్‌పీవోలు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

శోభాయమానంగా పుష్పోత్సవం

- అశ్వవాహనంపై ఊరేగిన ఆది దంపతులు
- శ్రీశైలంలో ముగిసిన సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

శ్రీశైలం ,జనవరి 18 : శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై ఊరేగించారు. సాయంత్రం మంగళవాయిద్యాలమధ్య ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా పూజలు జరిపించి గ్రామోత్సవం నిర్వహించినట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. దివ్యకాంతులను ప్రసరింపజేస్తు భక్తులకు వరాలిచ్చే స్వామి అమ్మవార్ల వాహనసేవను వీక్షించేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. అమ్మవారికి ప్రీతికరమైన కాగడాలు, ఎర్రగులాబీలు, తెల్లచామంతి, ఊదాచామంతి, మందారం, లిల్లీ, ఎర్రగన్నేరు, ఊదగన్నేరు, దేవగన్నేరు, నందివర్ధనం, గరుడవర్ధనం, తెల్లచామంతి వంటి 35రకాల ప్రత్యేక పుష్పాలను స్వామిఅమ్మవార్లకు సమర్పించడంతోపాటు జామ, ఖర్జూర, నల్లద్రాక్ష వంటి 9 రకాల పండ్లతో పాటు బిల్వం మరువం మాచీపత్రితో ప్రత్యేక అలంకరణ చేసిన శయనమందిరంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు ఏకాంతసేవగా శయనోత్సవాన్ని నిర్వహించారు. మకర సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా పలు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిండంపై కళాకారులతోపాటు ఆలయ అధికారులను సిబ్బందిని అభినందించారు.

అశ్వవాహనంపై కొలువుదీరిన ఆదిదంపతులు

ఘనంగా ఎమ్మెల్యే కశిరెడ్డి జన్మదిన వేడుకలు

కల్వకుర్తి రూరల్/వెల్దండ, జనవరి18: కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో స్థానిక నాయకులు గురువారం ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. వెల్దండ మండల కేంద్రంతో పాటు చెదురుపల్లిలో జక్కుల శ్రీనివాసులు యాదవ్, కొత్రలో రవీందర్‌రావు, పెద్దాపూర్‌లో కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్లు మట్ట వెంకటయ్యగౌడ్, సంజీవ్‌కుమార్, రషీద్, ఎర్రశ్రీను, శ్రీనుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



వెల్దండలో ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

కొల్లాపూర్, జనవరి 18 : ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ దివంగత సీఎం ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా గురువారం కొల్లాపూర్ పట్టణంలో ఆ పార్టీ నాయకులు, నందమూరి అభిమానులు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు మాట్లాడుతూ సినీ రంగంలో రారాజుగా వెలుగొందుతూ ప్రజలకు సేవ చేయాలన్న తపనతో రాజకీయాల్లోకి వచ్చి అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహా నీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో గున్‌రెడ్డిబ్రహ్మానందరెడ్డి, గోవింద్ గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశ పరీక్ష పారదర్శకంగా నిర్వహించాలి

బిజినేపల్లి, జనవరి 18: ఈనెల 20వ తేదీన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్‌రావు అన్నారు. గురువారం బిజినేపల్లిలో ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు, కేంద్ర పరిశీలనాధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రావు మాట్లాడుతూ శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 26 కేంద్రాల్లో నవోదయ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతకలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో నవోదయ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షలపై అవగాహన

బిజినేపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు 5వ తరగతిలో గురుకులాల్లో ప్రవేశ పరీక్షలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు గురుకుల పాఠశాలల్లో చదవడం ద్వారా నాణ్యమైన విద్యను అందించడంతో పాటు చక్కటి హాస్టల్ వసతి కూడా ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తుందన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, ప్రేమ్‌కుమార్, హుస్సేన్, రాజు, అశోక్‌చారి తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

కల్వకుర్తి, జనవరి 18: కల్వకుర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. శిబిరాన్ని ఎమ్మెల్యే కశిరెడ్డి ప్రారంభించగా 117 మంది రక్తదా నం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే కశిరెడ్డి కేట్ కట్ చేశారు. ఎమ్మెల్యేకు పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయనాయకులు, అధికారులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ పార్థసారథి, జడ్పీవైస్ చైర్మన్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, పారిశ్రామిక వేత్త జూలూరి రమేశ్‌బాబు,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, రమేశ్, చంద్రకాంత్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి లయన్స్‌క్లబ్ సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న వేణుగోపాల్‌యాదవ్

కోడేరు, జనవరి 18 : మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో సంక్రాంతి సంబురాలలో భాగంగా గ్రామ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గురువారం ఎన్‌వీ ఫౌండేషన్ చైర్మన్ నక్కా వేణుగోపాల్‌యాదవ్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాయపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి తన వంతుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్‌గౌడ్, విండో డైరెక్టర్ ఆంజనేయులు, మాజీ వైస్‌ఎంపీపీ వెంకటస్వామి, విండో మాజీ చైర్మన్ కొండల్‌రావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాన్ని పరిశీలించాలి

కొల్లాపూర్, జనవరి 18 : పట్టణ శివారులోని సోమశిల హిల్స్‌లో అద్దె భవనంలో కొనసాగుతున్న తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ గురుకుల పాఠశాల/కళాశాలను జిల్లా అధికారులు సందర్శించి లోపాలను గుర్తించాలని పట్టణ సీపీఐ కార్యదర్శి యూసూఫ్ కోరారు. గురువారం ఆ పార్టీ నాయకులతో కలిసి మైనార్టీ పాఠశాల/కళాశాలను పరిశీలించారు. పాఠశాలకు డే/నైట్ వాచ్‌మెన్లుగా ముగ్గురు పురుషులు ఉన్నందున విద్యార్థినులు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తమ పరిశీలనలో తేలినట్లు చెప్పారు. పట్టణానికి దూరంగా వ్యవసాయ పొలంలో అద్దె భవనంలో కొనసాగుతున్నందున పురుష వాచ్‌మెన్లు యథేచ్ఛగా పాఠశాలలోకి వస్తున్నప్పటికీ నియంత్రించాల్సిన ప్రిన్సిపాల్ ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ఆరోపించారు. పాఠశాల చుట్టూ ప్రహరీ నాలుగు పీట్లు ఉన్నందున రాత్రి పూట దుండగులు ప్రవేశించే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పాఠశాలను పరిశీలించి విద్యార్థినుల కు మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

గగ్గలపల్లిలో మూడు ఇండ్లల్లో చోరీ

- 14 తులాల బంగారం, 12 తులాల వెండి, రూ.1.5 లక్షల నగదు అపహరణ

నాగర్‌కర్నూల్, జనవరి 18 : మండలంలోని గగ్గలపల్లి గ్రామంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. గగ్గలపల్లికి చెందిన బాధితులు పరిగి రామకృష్ణారెడ్డి, చిక్కొండ్ర బాలమ్మతో పాటు మరో వ్యక్తి రంగాపూర్ జాతర వెళ్లడంతో గుర్తు తెలియని దుండగులు ఇండ్ల ముందు ఉన్న విద్యుత్ బల్బులను తొలగించి, ఇంటి తాళాలు పగులగొట్టి 14 తులాల బంగారం వస్తువులు, 12 తులాల వెండి, రూ. లక్షా 50 వేల నగదును ఎత్తుకెళ్లినట్లు బాధితులు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు క్లూస్‌టీమ్‌తో తనిఖీలు చేయించి వివరాలను సేకరించారు. చోరీ జరిగిన ఇండ్లను సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్సై మహేందర్ పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ ముందు సైతం నాగర్‌కర్నూల్ పట్టణంలో నాలుగు ఇండ్లలో ఒకేరాత్రి దొంగతనాలకు పాల్పడడంపై ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వరుస దొంగతనాలు జరుగుతుండడం పోలీసులకు సవాల్‌గా మారింది.

ఎండు మిర్చి దగ్ధం

- రూ.2.25 లక్షల ఆస్తినష్టం

లింగాల, జనవరి 18 : మండలంలోని బాకారానికి చెందిన శ్రీపతిరెడ్డి అనే రైతుకు సంబంధించిన మిర్చిపంట దగ్ధమై దాదాపు రూ.2.25లక్షల ఆస్తినష్టం వాటిల్లిన ఘటన బుధవారం రాత్రి చోటు చేసుకున్నది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీపతిరెడ్డి బాకారం గ్రామానికి సమీపంలో తన వ్యవసాయ పొలంలో మిర్చిపంటను సాగు చేశారు. మిర్చిపంటను కుప్పవేసి ఆరబెట్టి ఇంటికి వెళ్లగా బుధవారం రాత్రి పొలం సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి మిరుగులు పడి మంటలు అంటుకొని మిర్చి మొత్తం కాలిబూడిదైంది. దగ్ధమైన మిర్చి విలువ రూ.2.25లక్షలు ఉంటుందని, బాధితుడిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న మండల వ్యవసాయాధికారి నాగార్జున్‌రెడ్డి గురువారం ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

కృష్ణానది తీరం వద్ద అధికారుల పర్యవేక్షణ

పెంట్లవెల్లి, జనవరి 18 : సింగోటం లక్ష్మీ నర్సింహస్వామి రథోత్సవం సందర్భంగా రాయలసీమ ప్రాంతం నుంచి మరబోట్లతో భక్తులు కృష్ణానదీతీరం మీదుగా తెలంగాణ ప్రాంతంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం గ్రామాల సమీపంలోని నది ఒడ్డుకు రాకుండా పెంట్లవెల్లి ఎస్సై బండారి సురేశ్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా అధికారులు పర్యవేక్షణ చేపట్టారు. గతంలో మరబోటు సాయంతో కృష్ణానదీతీరం మీదుగా సింగోటం లక్ష్మీనర్సింహస్వామి రథోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో వస్తుండగా ప్రమాదవశాత్తు మరబోటు కృష్ణానదిలో మునిగి 64మంది భక్తులు మృత్యువాడపడ్డారు. మరోమారు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకుండా పోలీసులు, అధికారులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

దరఖాస్తుల ఆహ్వానం

లింగాల, జనవరి 18 : 2024-25 విద్యా సంవత్సరానికి గానూ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బాలస్వామి గురువారం ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు రూ.100 రుసుము, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు రూ.200 రుసుము చెల్లించి ఈ నెల 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 5వ తరగతి ప్రవేశాలకు ఫిబ్రవరి 11న, ఇంటర్ ప్రవేశాలకు ఫిబ్రవరి 4న ప్రవేశపరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మైనార్టీ గురుకులాల్లో ..

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 18 : స్థానిక మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం (ఎంపీసీ, బైపీసీ) ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుంకన్న గురువారం ప్రకటనలో కోరారు. ఆన్‌లైన్‌లో WWW.tmreistelangana.cgg.gov.in ద్వారా లేదా టీఎంఆర్ ఈఐఎస్ మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. అదేవిధంగా 6,7,8 తరగతులకు సంబంధించి బ్యాక్‌లాగ్ సీట్లకు కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 79950 579 71నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

గడువు పొడిగింపు

కల్వకుర్తి, జనవరి 18: తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయ సంస్థ నిర్వహిస్తున్న 38 సీవోఈ (ప్రతిభ)కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు పొడిగించినట్లు కల్వకుర్తి జయప్రకాశ్‌నగర్ ఎస్సీ గురుకుల పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ దానం గురువారం ప్రకటనలో తెలిపారు. గురుకుల వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈనెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. సీవోఈలో సీటు పొందిన విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో ఇంటర్ విద్యతో పాటు ఐఐటీ, ఎంసెట్, నీట్‌కు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో 10వతరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు.

వృద్ధ కళాకారులు లైఫ్ సర్టిఫికెట్‌ను అందించాలి

నాగర్‌కర్నూల్, జనవరి 18: సాంస్కృతికశాఖ ద్వారా వృద్ధ కళాకారులు పొందుతున్న పెన్షన్ కోసం ఈ నెల 31వ తేదీలోగా తమ లైఫ్ సర్టిఫికెట్(జీవించి ఉన్నట్లు ధృవీకరణ పత్రం) జిల్లా పౌర సంబంధాల అధికారి నాగర్‌కర్నూల్ కార్యాలయంలో ఇవ్వాల్సిందిగా డీపీఆర్‌వో సీతారాం గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి మాసంలో ఇవ్వాల్సిన లైఫ్ సర్టిఫికెట్‌ను కొంతమంది మాత్రమే ఇప్పటి వరకు ఇవ్వడం జరిగిందని, ఇంకా మిగిలిన వారు ఈనెల 31వ తేదీలోపు అందజేయాలన్నారు. లైఫ్ సర్టిఫికెట్ కోసం వృద్ధ కళాకారులు తమ ఆధార్‌కార్డు తీసుకొని నేరుగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి వచ్చిన అక్కడే కళాకారున్ని చూసి జిల్లా పౌర సంబంధాల అధికారి స్వయంగా లైఫ్ సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్ ఆధారంగా మాత్రమే ప్రతినెల పెన్షన్ వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, ప్రతి ఏడాదికి ఒకసారి ఇచ్చే లైఫ్ సర్టిఫికెట్ డీపీఆర్‌వో కార్యాలయంలో ఇవ్వాల్సిందిగా సూచించారు.

సదస్సును జయప్రదం చేయాలి

అచ్చంపేటటౌన్, జనవరి 18 : కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలు అమలు చేయాలని కోరుతూ ఈనెల 21న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ముసలి శ్యాంప్రసాద్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు వెంకటేశ్ కోరారు. గురువారం అచ్చంపేటలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కేంద్రం కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని, ఉద్యోగ విభజన పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర సంస్థలను, ఆస్తులను విభజించాలని, రాష్ట్రంలో హార్టికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకుడు శ్రీను, యువజన విభా గం మండల నాయకులు అజయ్, గౌస్, మహేశ్, అంజి తదితర